RNI NO.TELTEL/2023/12249

# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. • సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

Dr. RAHUL KUMAR 9989834020
K. Naveen Kumar 94406 53413

సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 70 | పేజీలు : 08 | బుధవారం | 18-03-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.



2 జగ్గారెడ్డికి పీసీసీ

## అధ్యక్ష పదవి ఇవ్వాలి

కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

- జగ్గారెడ్డి ఎప్పుడూ ప్రజల్లో ఉండే మాస్ లీడర్ అన్న మంత్రి
- జగ్గారెడ్డి పీసీసీ చీఫ్ అయితే కాంగ్రెస్ పార్టీకి 100 సీట్లు వస్తాయన్న మంత్రి
- ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే ఆదుకుంటారన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



2 గ్యాస్ కొరత లేదు

## ఆందోళన చెందవద్దు

- రాష్ట్రంలో ఎల్పీజీ పరిస్థితిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ప్రస్తుతం 14 వేల టన్నుల ఎల్పీజీ నిల్వలు ఉన్నాయని వెల్లడి
- సిలిండర్ల దుర్వినియోగాన్ని అరికట్టాలని అధికారులకు ఆదేశం
- ప్రపంచ సంక్షోభాల నేపథ్యంలో ప్రజలు ఆందోళన చెందవద్దని భరోసా
- కేజీ బేసిన్ గ్యాస్‌ను పైప్‌లైన్ ద్వారా అందించేందుకు ప్రణాళికలు



2

దొంగ ఏడుపులు ఏడ్చారు కదా...

## ఇప్పుడు మద్దత్వివండి

- సీఈసీ జ్ఞానేశ్వర్‌పై అభిశంసన తీర్మానానికి మద్దతివ్వాలని జగన్‌కు షర్మిల సవాల్
- విజయనగరం జిల్లా పర్యటనలో ఏపీసీసీ అధ్యక్షురాలి వ్యాఖ్యలు
- ఈవీఎంలపై దొంగ ఏడుపులు ఏడ్చారని, ఇప్పుడు చిత్తశుద్ధి చూపాలని డిమాండ్
- మోదీకి దత్తపుత్రుడు కాదని నిరూపించుకోవాలని జగన్‌పై విమర్శలు

హైదరాబాద్ పల్స్,విజయనగరం

ఆంధ్రప్రదేశ్ ప్రజల సమస్యలపై జగన్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్వర్‌పై 'ఇండియా' కూటమి ప్రతిపాదించిన అభిశంసన తీర్మానానికి మద్దతు ఇవ్వాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సవాల్ విసిరారు. విజయనగరం జిల్లా జామిలో పర్యటించిన ఆమె, ఈ మేరకు వైసీపీ అధినేత జగన్ ను డిమాండ్ చేశారు.ఎన్నికల్లో .....

## మహిళలపై కేటీఆర్‌కు చిన్నచూపు

- మహిళలను ఎదగనివ్వాలనే ఆలోచన కేటీఆర్‌కు లేదన్న సీతక్క
- అభయ హస్తం నిధులను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం వాడుకుందని ఆరోపణ
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి

2



బీజేపీ కార్యకర్తలపై

## వరుస దాడులు జరుగుతున్నాయి

డీజీపీకి రాంచందర్ రావు ఫిర్యాదు

- పోలీస్ యంత్రాంగం అధికార పక్షానికి కొమ్ముకాస్తోందన్న రాంచందర్ రావు
- బీజేపీ కార్యకర్తలపై పోలీసులే దాడులకు పాల్పడుతున్నారని మండిపాటు
- ఈ దాడులపై రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించాలని డిమాండ్
- తమ ఫిర్యాదుపై డీజీపీ సానుకూలంగా స్పందించారని వెల్లడి



2



## ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో సీఎం, టీపీసీసీ చీఫ్ భేటీ

హైదరాబాద్ పల్స్,ఢిల్లీ

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంగళవారం రాత్రి న్యూఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కలిశారు. అసెంబ్లీ, మండలి సమావేశాలకు హాజరైన అనంతరం శ్రీ రేవంత్ రెడ్డి, శ్రీ మహేష్ గౌడ్ న్యూఢిల్లీకి బయలుదేరారు. తెలంగాణ నుంచి అభిషేక్ మను సింఘ్వీ, ముఖ్యమంత్రి సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన నేపథ్యంలో వారి సమావేశం జరిగింది. ఆ ఇద్దరు నాయకులతో పాటు శ్రీ వేమ్ నరేందర్ రెడ్డి, ఇతర పార్టీ ఎంపీలైన మల్లు రవి, సురేష్ షెట్కర్, బలరామ్ నాయక్ కూడా ఉన్నారు. ఈ సంభాషణ సందర్భంగా శ్రీ ఖర్గే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించారు. ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షుడు ఏఐసిసి అధ్యక్షుడితో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, రాష్ట్ర రాజకీయ పరిస్థితిపై చర్చించారు. అంతకుముందు, ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షుడు, ఎంపీల ప్రతినిధి బృందం కూడా ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌ను కలిశారు.



జీవన్ రెడ్డి పార్టీ 2

## మార్పు అంశం..

పార్టీ నేతలకు శ్రీధర్ బాబు కీలక సూచన

- జీవన్ రెడ్డి చాలా సీనియర్ నాయకుడన్న శ్రీధర్ బాబు
- పార్టీ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు పనిచేశారన్న మంత్రి
- అలాంటి నాయకుడి బాధ్యత టీపీసీసీ చీఫ్‌దే అన్న మంత్రి
- ఎవరికో చెప్పి మాట్లాడిస్తామంటే కుదరదని వ్యాఖ్య
- పీసీసీ అధ్యక్షుడి నియామకం ఏఐసీసీ తీసుకుంటుందన్న మంత్రి

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

జగిత్యాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి వ్యవహారంపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. జీవన్ రెడ్డి చాలా సీనియర్ నాయకుడని, అలాంటి వ్యక్తితో టీపీసీసీ చీఫ్ మహేశ్

## పార్టీ ఫిరాయింపుల పై కేటీఆర్



2

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారు
- కాంగ్రెస్ పార్టీ వచ్చాక బీఆర్ఎస్ నాయకులపై దాడులు జరుగుతున్నాయన్న కేటీఆర్
- హరీశ్ రావు, తన క్యాంపు కార్యాలయాలపై దాడులు జరిగాయన్న కేటీఆర్
- ఏ గ్రామంలో అయినా సంపూర్ణ రుణమాఫీ అయినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని సవాల్

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

దానం నాగేందర్ తమ పార్టీ టిక్కెట్‌పై ఎమ్మెల్యేగా గెలుపొంది, ఆ తర్వాత జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారని బీఆర్ఎస్

పేదల సొమ్ము 19 వేల కోట్లను

## బ్యాంకులు దోచుకున్నాయి

ఎంపీ రాఘవ్ చద్దా

- బ్యాంకుల మినిమం బ్యాలెన్స్ దోపిడిపై పార్లమెంట్ వేదికగా రాఘవ్ ని చద్దా ఆగ్రహం
- కూలీలు, రైతులు, పెన్షనర్ల కష్టాన్ని బ్యాంకులు దోచేస్తున్నాయని మండిపాటు
- పేదలకు అండగా నిలవాల్సిన బ్యాంకులు పెనాల్టీలు వేయడంపై ఆవేదన
- ఈ పెనాల్టీలను రద్దు చేయాలంటూ కేంద్రం, ఆర్బీఐని డిమాండ్ చేసిన రాఘవ్

2



హైదరాబాద్ పల్స్,డెస్క్

పార్లమెంట్ వేదికగా ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా

డ్రగ్స్ టెస్టులకు

## రేవంత్ రెడ్డి సిద్ధం

### కేసీఆర్, కేటీఆర్ వస్తారా?

- తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపుతున్న డ్రగ్స్ వ్యవహారం
- డ్రగ్స్ విచ్చలవిడిగా దొరకడానికి పదేళ్ల బీఆర్ఎస్ పాలనే కారణమన్న మహేశ్ గౌడ్
- ప్రజాప్రతినిధులందరూ డ్రగ్స్ పరీక్షలు చేయించుకోవాలని వ్యాఖ్య
- ఫామ్‌హౌస్‌లో పట్టుబడింది మీ నాయకుడు కాదా? అని ప్రశ్న
- డ్రగ్స్ పేరెత్తగానే బీఆర్ఎస్ నేతల పేర్లే ఎందుకు వస్తున్నాయని నిలదీత

2



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణ శాసనమండలి వేదికగా డ్రగ్స్ వ్యవహారంపై ఎమ్మెల్సీ, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో స్పందించారు.

## మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసు.. సిట్ ఏర్పాటు

- 11 మందిని పరీక్షించగా ఆరుగురికి పాజిటివ్
- పైలట్ రోహిత్ రెడ్డి, మరో ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు ఎనిమిది మందికి స్టేషన్ బెయిల్
- ఈ కేసు దర్యాప్తు కోసం సీపీ సుధీర్ బాబు పర్యవేక్షణలో సిట్ ఏర్పాటు

2





అమెరికాతో 2

## రాజీకి నో

### ప్రతీకారానికే మొగ్గు

ఇరాన్ కొత్త సుప్రీం లీడర్

- అమెరికా సంధి ప్రతిపాదనలను తిరస్కరించిన ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ
- తండ్రి మరణానికి ప్రతీకారం తీర్చుకుంటామని తీవ్ర హెచ్చరిక
- శత్రువుల నుంచి పరిహారం వసూలు చేస్తామని ప్రకటన
- ఫిబ్రవరి 28 దాడిలో మొజ్తబా తీవ్రంగా గాయపడినట్లు కథనాలు

హైదరాబాద్ పల్స్,డెస్క్

అమెరికాతో ఉద్రిక్తతలు తగ్గించుకోవాలంటూ మధ్యవర్తి దేశాల ద్వారా వచ్చిన సంధి ప్రతిపాదనలను ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అయతుల్లా

## బీజేపీ కార్యకర్తలపై వరుస దాడులు జరుగుతున్నాయి

మొదటి పేజీ రువాయి

రాష్ట్రంలో బీజేపీ కార్యకర్తలపై జరుగుతున్న వరుస దాడులను నిరసిస్తూ తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు నేడు డీజీపీ శివధర్ రెడ్డిని కలిశారు. పోలీస్ యంత్రాంగం అధికార పక్షానికి కొమ్ముకాస్తోందని ఆరోపిస్తూ ఆయన డీజీపీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి పెరిగిన ఆదరణను చూసి ఓర్వలేకనే కక్షపూరితంగా దాడులకు దిగుతున్నారని మండిపడ్డారు. పోటీ చేయవద్దని హెచ్చరించినా ధైర్యంగా నిలబడిన బీజేపీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ ప్రత్యర్థులే కాకుండా, సాక్షాత్తూ పోలీసులే దాడులకు పాల్పడటం దారుణమని ధ్వజమెత్తారు. గతంలో నల్గొండ ఎస్పీ, నిన్న పరిగి సీఐ బీజేపీ కార్యకర్తలపై భౌతిక దాడులు చేసిన ఘటనలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. హోం శాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అరాచకాలపై తక్షణమే స్పందించాలని రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. పోలీస్ శాఖ అంతా కాంగ్రెస్ కార్యకర్తల విభాగంలా మారిపోయిందని ఆయన ఘాటుగా విమర్శించారు. అయితే, రాష్ట్ర డీజీపీ తమ ఫిర్యాదుపై సానుకూలంగా స్పందిస్తూ విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఒకవేళ విచారణలో న్యాయం జరగకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కాంగ్రెస్ నాయకత్వానికి ఆయన హెచ్చరికలు జారీ చేశారు

## మహిళలపై కేటీఆర్‌కు చిన్నచూపు

మొదటి పేజీ రువాయి

తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీరును మంత్రి సీతక్క తీవ్రంగా తప్పుపట్టారు. మహిళల పట్ల కేటీఆర్‌కు చిన్నచూపు ఉందని, బయటి మహిళలైనా లేదా సొంత కుటుంబ సభ్యులైనా సరే.. వారిని ఎదగనివ్వాలనే ఆలోచన ఆయనకు లేదని చురకలంటించారు. ఉచిత బస్సు ప్రయాణంపై కేటీఆర్ గతంలో చేసిన సెటైర్లను, తప్పుడు ప్రచారాన్ని ఆమె ఈ సందర్భంగా ఎండగట్టారు. అసలు పదేళ్ల పాటు మంత్రిగా ఉండి మహిళల కోసం ఆయన ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు చెందిన 'అభయ హస్తం' నిధులను కూడా వాడుకుందని, మహిళా సంఘాలపై రూ.3,000 కోట్ల భారం వేసి పోయిందని సీతక్క ఆరోపించారు. తాము శ్రీనిధి ద్వారా వడ్డీ లేని రుణాలు ఇస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. మరోవైపు మంత్రి శ్రీధర్ బాబు కూడా కేటీఆర్ పై మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు గోబెల్స్ ప్రచారంలో ప్రపంచంలోనే అందరికంటే ముందుంటారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకపోతే మీరు ఎక్కడ ఉండేవారో ఆత్మపరిశీలన చేసుకోవాలని ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ హయాంలో పావలా వడ్డీ పథకం కూడా సరిగ్గా ఇవ్వలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులపై హేళనగా మాట్లాడటం సరికాదని హితవు పలికారు.

## జీవన్ రెడ్డి పార్టీ మార్పు అంశం..

మొదటి పేజీ రువాయి

కుమార్ గౌడ్ నేరుగా మాట్లాడాలని అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. జీవన్ రెడ్డి ఎపిసోడ్‌లో టీపీసీసీ చీఫ్ బాధ్యత తీసుకోవాలని అన్నారు. జీవన్ రెడ్డి తమ సీనియర్ నాయకుడని, తన తండ్రి సమకాలీకుడని తెలిపారు. పార్టీ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు కూడా ఆయన కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశారని అన్నారు. అలాంటి నాయకుడు గురించి పార్టీ సీరియస్‌గా ఆలోచించాలని అభిప్రాయపడ్డారు. పార్టీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా జోక్యం చేసుకోవాలని కోరారు. ఎవరికో చెప్పి మాట్లాడిస్తామంటే కుదరదని స్పష్టం చేశారు. ఆయనతో స్నేహం ఉండటం వేరని, కానీ పార్టీ మారే అంశంపై చొరవ తీసుకోవాల్సింది పార్టీ అధ్యక్షుడే అని అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడి ఎంపిక అంశంపై కూడా ఆయన స్పందించారు. పీసీసీ అధ్యక్షుడిగా ఎవరిని నియమించాలనేది ఏఐసీసీ చూసుకుంటుందని శ్రీధర్ బాబు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా జగ్గారెడ్డి పేరును ప్రస్తావించడంపై స్పందిస్తూ, ఆయన కూడా చాలా సీనియర్ నాయకుడు అన్నారు. శ్రీధర్ బాబు ఇంకా మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా ఉన్నవాళ్లు మరో ఐదేళ్లు అధికారంలో ఉండాలని అనుకోవడంలో తప్పేముందని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభకు రావాలని సూచించారు. పార్టీలో కోఆర్డినేషన్ కమిటి కొత్తేమీ కాదని, కోఆర్డినేషన్ కోసమే దానిని వేస్తారని అన్నారు.

## దొంగ ఏడుపులు ఏడ్చారు కదా... ఇప్పుడు మద్దత్వివండి

మొదటి పేజీ రువాయి

ఈవీఎంలు మార్చేశారంటూ వైసీపీ నేతలు ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, దానిపై నిజాయతీ ఉంటే తమ ఎంపీలతో అభిశంసన తీర్మానంపై సంతకాలు చేయించాలని షర్మిల అన్నారు. "రాష్ట్రంలో ఈవీఎంలు మారిపోయాయని దొంగ ఏడుపులు ఏడ్చారు కదా. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఇండియా కూటమి పెట్టే తీర్మానానికి మద్దతు ప్రకటించాలి. మోదీకి దత్తపుత్రుడు కాదని నిరూపించుకోవాలి" అని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ ఎన్నికల సంఘాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్నారని, రాజ్యాంగ విరుద్ధంగా నడిపిస్తున్నారని షర్మిల ఆరోపించారు. జగన్‌కు నిజంగా ధైర్యం ఉంటే, వైసీపీ ఎంపీల మద్దతును వెంటనే ప్రకటించాలని ఆమె స్పష్టం చేశారు.

## జగ్గారెడ్డికి పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలి

మొదటి పేజీ రువాయి

తెలంగాణ పీసీసీ అధ్యక్ష పదవిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన మాట్లాడుతూ, పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డిని పీసీసీ అధ్యక్షుడిగా చేయాలని వ్యాఖ్యానించారు. ఆయన ఎప్పుడూ ప్రజల్లో ఉండే మాస్ లీడర్ అని కితాబిచ్చారు. ఆయనకు పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పచెబితే కాంగ్రెస్ పార్టీకి 100 సీట్లు కచ్చితంగా వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. జగ్గారెడ్డి మరో పీజేఆర్ అని ప్రశంసించారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే ఆదుకుంటారని అన్నారు. ఇటీవల సంగారెడ్డిలో జరిగిన ఒక కార్యక్రమంలో కూడా జగ్గారెడ్డిపై మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ప్రశంసలు కురిపించారు. జగ్గారెడ్డి మానవత్వం ఉన్నమనిషి అని అన్నారు. ఆపదలో ఉన్నారని తెలిస్తే చాలు సహాయం అందిస్తారని అన్నారు.

## పార్టీ ఫిరాయింపుల పై కేటీఆర్

మొదటి పేజీ రువాయి

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శాసనసభలో ఆయన పార్టీ ఫిరాయింపులపై మాట్లాడుతూ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసినప్పటికీ స్పీకర్ ఆయనకు అనుకూలంగా తీర్పు ఇచ్చారని అన్నారు. తీర్పు తప్పుగా ఉన్నప్పటికీ, తాము స్పీకర్‌ను గౌరవిస్తున్నామని అన్నారు. పార్టీ ఫిరాయింపులకు ఆజ్యం పోసిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తమ పార్టీ నాయకులపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, బాల్క సుమన్‌లపై దాడులు జరిగాయని, హరీశ్ రావు క్యాంపు కార్యాలయం, తన క్యాంపు కార్యాలయంపై కూడా దాడులు జరిగాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 67 వేల ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటోందని, కానీ ఇచ్చింది 11 వేల ఉద్యోగాలే అన్నారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జాబ్ క్యాలెండర్ ఉత్తుత్తి క్యాలెండర్ అయిందని విమర్శించారు. ఏ గ్రామంలో అయినా సంపూర్ణ రుణమాఫీ అయినట్లు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ముఖ్యమంత్రి హార్వర్డ్‌లో చాలా నేర్చుకున్నారని, ఆ ఖర్చును కూడా ప్రభుత్వమే భరించిందని ఎద్దేవా చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్సుమెంట్స్ ఎప్పుడు విడుదల చేస్తారని ప్రశ్నించారు. గట్టిగా అడిగితే బెదిరింపులు తప్ప ఏమీ లేదని అన్నారు. ఉచిత బస్సు పథకానికి తాము వ్యతిరేకం కాదని, కానీ బస్సులను పెంచాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఈ ప్రభుత్వం వచ్చాక ఒక్క ఇటుక పెట్టలేదు కానీ కూల్చివేతలు మాత్రం జరుగుతున్నాయని అన్నారు. శారదా పీఠానికి ఇచ్చిన భూములు కూడా వదలడం లేదని అన్నారు.

### పేదల సొమ్ము 19 వేల కోట్లను

## బ్యాంకులు దోచుకున్నాయి

మొదటి పేజీ రువాయి

'మినిమం బ్యాలెన్స్' పెనాల్టీల అంశంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బ్యాంకింగ్ వ్యవస్థలో జరుగుతున్న ఈ నిశ్శబ్ద దోపిడీపై ఆయన అందించిన గణాంకాలు విస్తుగొలుపుతున్నాయి. బ్యాంకు ఖాతాల్లో కనీస నిల్వ (మినిమం బ్యాలెన్స్) లేదనే నెపంతో గత మూడేళ్లలో బ్యాంకులు ఏకంగా రూ.19 వేల కోట్లు వసూలు చేశాయని రాఘవ్ చద్దా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భారీ మొత్తం అపర కోటీశ్వరుల జేబుల నుంచి వచ్చింది కాదని, రెక్కాడితే గానీ డొక్కాడని రోజువారీ కూలీలు, రైతులు, తమ మందుల ఖర్చుల కోసం పైసా పైసా పోగేసుకునే పెన్షనర్ల కష్టార్జితమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ బ్యాంకులు రూ.11 వేల కోట్లు, ప్రభుత్వ రంగ బ్యాంకులు రూ.8 వేల కోట్లు ఈ రూపంలో వసూలు చేశాయని దుయ్యబట్టారు. ఈ జరిమానాలను 'పేదరికంపై వేసిన పన్ను'గా ఆయన అభివర్ణించారు. ఒక సామాన్యుడు తన అత్యవసర ఖర్చుల కోసం అకౌంట్ ఖాళీ చేసినప్పుడు, అతనికి అండగా ఉండాల్సిన బ్యాంకులు రివర్స్‌లో వందల రూపాయల పెనాల్టీలు వేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. జన్ ధన్ ఖాతాలకు మినహాయింపు ఉన్నప్పటికీ, కోట్లాది మంది సామాన్య సేవింగ్స్ ఖాతాదారులపై ఈ భారం పడుతోందని ధ్వజమెత్తారు. ఈ పెనాల్టీలను తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం, ఆర్‌బీఐని ఆయన డిమాండ్ చేశారు.

## డ్రగ్స్ టెస్టులకు రేవంత్ రెడ్డి సిద్ధం

మొదటి పేజీ రువాయి

రాష్ట్రంలో గంజాయి, కొకైన్ విచ్చలవిడిగా దొరకడానికి గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనే కారణమని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో బిస్కెట్లు, చాక్లెట్ల మాదిరి డ్రగ్స్ లభిస్తున్నాయని, కొందరు నాయకులు స్వయంగా డ్రగ్స్ వ్యాపారం చేయడం సిగ్గుచేటని మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. డ్రగ్ టెస్టులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని... మరి ప్రతిపక్ష నేత కేసీఆర్, కేటీఆర్ ముందుకు వస్తారా? అని ఆయన ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. "మీరు అంగీకరిస్తే రేపే ముహూర్తం పెడదాం, ముఖ్యమంత్రిని ఒప్పించే బాధ్యత నాది" అని సవాల్ చేశారు. ప్రజాప్రతినిధులందరూ పరీక్షలు చేయించుకుని సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ తరపున బీ-ఫామ్స్ అందుకున్న వారందరినీ తాము టెస్టులకు తీసుకువస్తామని, అదే ధైర్యం ఉంటే బీఆర్ఎస్ కూడా వారి సభ్యులను తీసుకురావాలని డిమాండ్ చేశారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో పట్టుబడింది మీ నాయకుడు కాదా? అని ప్రశ్నిస్తూ, డ్రగ్స్ మాటెత్తగానే బీఆర్ఎస్ నాయకుల పేర్లే ఎందుకు బయటకు వస్తున్నాయని నిలదీశారు. పదేళ్లలో రాష్ట్రంలో మాదకద్రవ్యాల సరఫరా విచ్చలవిడిగా జరిగిందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడితే పార్టీ ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఈగల్ టీమ్'ను ఏర్పాటు చేసి పరిస్థితిని చక్కదిద్దుతున్నారని, గతంలో టెస్టులకు భయపడి పారిపోయిన వారు ఎవరో ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. ఒకవైపు పైలట్ రోహిత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ షోకాజ్ నోటీసు జారీ చేయడం, మరోవైపు మండలిలో మహేశ్ కుమార్ గౌడ్ విసిరిన ఈ 'డ్రగ్ టెస్ట్' ఛాలెంజ్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించాయి.

## అమెరికాతో రాజీకి నో..

మొదటి పేజీ రువాయి

మొజ్తబా ఖమేనీ నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. అమెరికా, ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తీర్చుకునే విషయంలో ఆయన చాలా దృఢవైఖరితో ఉన్నారని ఓ ఇరాన్ సీనియర్ అధికారి 'రాయిటర్స్'కు వెల్లడించారు. తన నియామకం తర్వాత జరిగిన తొలి విదేశాంగ విధాన సమావేశంలో మొజ్తబా ఈ మేరకు స్పష్టమైన సంకేతాలిచ్చారు. "రక్త ప్రతీకారాన్ని మేం మరిచిపోం. పూర్తి శక్తితో ప్రతిఘటిస్తాం. శత్రువుల నుంచి పరిహారం పొందుతాం లేదా అదే స్థాయిలో వారి ఆస్తులను ధ్వంసం చేస్తాం" అని మొజ్తబా ఖమేనీ హెచ్చరించినట్లు ఆ అధికారి తెలిపారు. ప్రతీకార చర్యలు ఇప్పటికే మొదలయ్యాయని, అవి పూర్తయ్యే వరకు తమ ప్రాధాన్యత అదేనని ఆయన స్పష్టం చేశారు. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో మొజ్తబా తండ్రి, అప్పటి సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. ఈ దాడిలో మొజ్తబా కూడా తీవ్రంగా గాయపడ్డారు. కువైట్ వార్తాపత్రిక అల్-జరీదా కథనం ప్రకారం, రష్యా అధ్యక్షుడు పుతిన్ చొరవతో మొజ్తబాను మెరుగైన చికిత్స కోసం మాస్కోకు తరలించారు. అయితే, ఈ వార్తలపై తాము స్పందించబోమని రష్యా తెలిపింది. ఇదిలా ఉండగా, తాజా దాడిలో ఇరాన్ సీనియర్ భద్రతా అధికారి అలీ లారిజానీ, రెవల్యూషనరీ గార్డ్ బాసిజ్ ఫోర్స్ చీఫ్ జనరల్ ఘోలం రెజా సొలైమానీని చంపినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే, ఈ మరణాలను ఇరాన్ అధికారికంగా ధృవీకరించలేదు.

## గ్యాస్ కొరత లేదు ఆందోళన చెందవద్దు

మొదటి పేజీ రువాయి

ఇరాన్ యుద్ధం నేపథ్యంలో, రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ నిల్వలు, సరఫరాపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గ్యాస్ కొరతపై ఊహాగానాలు వస్తుండడం పట్ల ఆయన అధికారులతో చర్చించారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 14 వేల టన్నుల ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నాయని, మరో 15 రోజులకు సరిపడా గ్యాస్ అందుబాటులో ఉందని సీఎం వెల్లడించారు. అమరావతిలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు, గెయిల్, ఓఎన్జీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆసుపత్రులు, హాస్టళ్లు, ఆలయాలకు గ్యాస్ కొరత రాకుండా నిరంతరాయంగా సరఫరా చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. కేవైసీ, ఓటీపీల ద్వారా సిలిండర్ల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, యుద్ధ పరిస్థితుల వల్ల అంతర్జాతీయంగా గ్యాస్ సరఫరాపై ప్రభావం పడుతున్నప్పటికీ, రాష్ట్రంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఇండక్షన్ స్టవ్‌ల ఉత్పత్తి, పంపిణీని పెంచి వాటి లభ్యతను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అదే సమయంలో, సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను విస్తరించి, కేజీ బేసిన్ గ్యాస్‌ను పైప్‌లైన్ ద్వారా ఇళ్లకు సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో గృహ వినియోగానికి గ్యాస్ కొరత లేదని, సరఫరా సజావుగా సాగుతోందని ఆయన పునరుద్ఘాటించారు.

## మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసు.. సిట్ ఏర్పాటు

మొదటి పేజీ రువాయి

మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసు దర్యాప్తునకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. సీపీ సుధీర్ బాబు పర్యవేక్షణలో తొమ్మిది మంది అధికారులతో సిట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేత, తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి పామ్ హౌస్‌లో ఇటీవల మద్యం పార్టీ తీవ్ర కలకలం రేపింది. శనివారం రాత్రి నిర్వహించిన ఈ వేడుకలో డ్రగ్స్ వినియోగిస్తున్నారనే సమాచారం రావడంతో ఈగల్ పోలీసులు ఆకస్మిక దాడులు చేశారు. 11 మందిని పరీక్షించగా ఇందులో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయిన వారిలో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, పైలట్ రోహిత్ రెడ్డి ఉన్నారు. పోలీసులు సోదాలకు వెళ్లిన సమయంలో నమిత్ శర్మ అనే వ్యక్తి వారి పైకి కాల్పులు జరిపాడు. దీనికి సంబంధించి పోలీసులు కేసు నమోదు చేశారు. మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో 11 మందిపై కేసు నమోదు చేశారు. పైలట్ రోహిత్ రెడ్డిని ప్రధాన నిందితుడిగా పేర్కొన్నారు. పైలట్ రోహిత్ రెడ్డి ఆదేశాలతోనే నమిత్ శర్మ కాల్పులు జరిపినట్లు అభియోగాలు నమోదు చేశారు. పైలట్ రోహిత్ రెడ్డితో పాటు ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు, ఎనిమిది మందికి స్టేషన్ బెయిల్ ఇచ్చారు. రోహిత్ రెడ్డి, రితేశ్ రెడ్డి, నమిత్ శర్మలను జడ్జి ముందు ప్రవేశపెట్టగా 14 రోజుల రిమాండ్ విధించారు. దీనితో వారిని చంచల్‌గూడ జైలుకు తరలించారు.

# 15 ఏళ్ల లోపు ఉన్న ప్రతి బాలిక హెచ్.పి.వి టీకా తీసుకోవాలి

## బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి, మార్చి 17, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 14 నుండి 15 ఏళ్ల లోపు ఉన్న ప్రతి బాలిక కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న హెచ్.పి.వి టీకాను వేయించుకుని ఇలాంటి గొప్ప అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరిన ..బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్.కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది అందులో భాగంగా గత నెల 28 నుండి బాలికలు సర్వైకల్ క్యాన్సర్ బారిన పడకుండా 14 నుండి 15 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న ప్రతి బాలికకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా హెచ్.పి.వి టీకాను అందజేస్తుంది, ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన కేంద్ర ప్రభుత్వానికి, మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ కి కృతజ్ఞతలు తెలుపుతూ శేరిలింగంపల్లి బీజేపీ ఆధ్వర్యంలో కొండాపూర్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై పాలభిషేకం చేసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బాలికలకు ,మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తుంది, బాలికలకు కూడా సుకన్య సమృద్ధి యోజన, భేటీ బచావో, భేటీ పడవో, ఉడాన్ స్కాలర్ షిప్ స్కీమ్, ఇవే కాక మహిళలకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, పీఎం మాతృ వందన యోజన, ముద్ర యోజన, స్టాండ్ అప్ ఇండియా నుండి లోన్లు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలియజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బాలికలు సర్వైకల్ క్యాన్సర్ బారిన పడకుండా కాపాడేందుకు 14 నుండి 15 ఏళ్ల లోపు ఉన్న బాలికలకు 28 ఫీవఏ నుండి ఒక డోస్ కు 4000 ఖర్చు అయ్యే హెచ్.పి.వి టీకాలు ఉచితంగా అందజేస్తుందని, మన తెలంగాణ లో 3,50,000 మందికి ఈ హెచ్.పి.వి టీకాలు పంపిణీ చేయాలనే లక్ష్యంగా ప్రారంభించగా మొదటి దశలో 1,45,000 వేల టీకాలు పంపిణీ చేస్తున్నారని, చాలా మందికి సరైన అవగాహన లేక చాలా తక్కువ సంఖ్యలో టీకా వేయించుకుంటున్నారని, మన శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 14 నుండి 15 ఏళ్ల లోపు ఉన్న ప్రతి




బాలికకు వాళ్ళ తల్లిదండ్రులు కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందజేస్తున్న ఈ హెచ్.పి.వి టీకాను వేయించుకుని ఇలాంటి గొప్ప అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, ఆంజనేయులు సాగర్, మహేష్ యాదవ్, జితేందర్, రమేష్, గోపాల్ రావు, రామ్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, గణేష్ ముదిరాజ్,లక్ష్మణ్, రవి, విష్ణు దత్తు, పద్మ, మేరీ, విజయలక్ష్మి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొత్తానికి ఒకే ఈఎస్ఐ డిస్పెన్సరీ

### డాక్టర్లు నర్సులు సమయపాలన పాటించరు

### ఈఎస్ఐ డిస్పెన్సరీ లో వైద్య సేవలు శూన్యం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 17, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొత్తానికి ఒకే డిస్పెన్సరీ అవ్వటంతో సుమారు 20,000 మంది ఈఎస్ఐ హోల్డర్లు ఉన్నారు. కుటుంబాలతో కలిపి ఒక లక్ష మంది దాకా ఈ సేవలు అందుకుంటున్నారు. ఐ టి సి కాంట్రాక్ట్ కార్మికుల నుంచి భారీగా కాంట్రిబ్యూషన్ వసూలు చేస్తున్నప్పటికీ, బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామ ఈఎస్ఐ లో ప్రాథమిక వైద్య సేవలు అందడం లేదు. కనీసం బీపీ, షుగర్ మందులు కూడా లేకపోవడంతో మందులు, డాక్టర్లు (లేడీ డాక్టర్లు లేకపోవడంతో మహిళలు ఇబ్బంది పడుతున్నారు), అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో పాటు బయోమెట్రిక్ విధానం పని చేయకపోవడం, సిబ్బంది సమయపాలన లేకపోవడం, ఈఎస్ఐ సిబ్బందికి జీతాలు ఇవ్వటం లేకపోవడం తీవ్ర సమస్యగా మారాయి. సారపాక ఈఎస్ఐ లో సాధారణ మందులు, ఇంజెక్షన్లు అందుబాటులో లేవు. డాక్టర్లు రోజు హాజరు కాకపోవడం, లేడీ డాక్టర్లు లేకపోవడంతో మహిళలు మరింత ఇబ్బంది పడుతున్నారు. అంబులెన్స్ సౌకర్యం లేకపోవడం, బయోమెట్రిక్ సిస్టమ్ పని చేయకపోవడం, సిబ్బంది సమయపాలన లేకపోవడంతో ప్రాథమిక చికిత్స పూర్తిగా ఆగిపోతోంది. చికిత్స కోసం తిరుగుతూ కార్మికుల ఆరోగ్యం అస్తవ్యస్తంగా మారుతోంది. హైదరాబాద్ ఈఎస్ఐ కి వెళ్తే నెలల తరబడి తిప్పలు తప్పట్లేవు, వేలకొద్ది డబ్బులు ఖర్చు అవుతున్నాయి. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది“ అంటూ అసంతృప్తి చెప్పుకుంటున్నారు. ఈఎస్ఐ కి కట్టే డబ్బులు ప్రైవేట్ ఇన్సూరెన్స్‌కు మార్చుకోవాలని అందరూ వాపోతున్నారు. కార్మికులు మాట్లాడుతూ, గవర్నమెంట్ ఇప్పటికైనా చొరవ తీసుకొని హాస్పిటల్, మందులు, డాక్టర్లు, లేడీ డాక్టర్లు, అంబులెన్స్, బయోమెట్రిక్ సౌకర్యాలు కల్పించాలి“ అని




డిమాండ్ చేస్తున్నారు. మరో కార్మికుడు “సిబ్బంది సమయపాలన, జీతాలు, తక్షణ చర్యలు తీసుకోవాలి, 24 గంటల ఆసుపత్రి, డాక్టర్, అంబులెన్స్ సౌకర్యం కల్పించాలి, లేకపోతే ఆందోళనలు“ అని హెచ్చరించారు.



# ఆస్తుల పంపకం కన్నా వీలునామా రాయడం మేలు

### కాచారం సభలో జిల్లా టాస్కా అధ్యక్షుడు ఎర్రగుంట వెంకటేశం సూచన

### కాచారం టాస్కా గ్రామ శాఖ అధ్యక్షుడు ఇప్ప రాజయ్య అధ్యక్షతన భారీ సమావేశం

### 150 మంది వయోవృద్ధులకు సీనియర్ సిటిజన్ గుర్తింపు కార్డుల పంపిణీ

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 17, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** యాదగిరిగుట్ట వయోవృద్ధులైన తల్లిదండ్రులు తొందరపడి తమ వారసులకు ఆస్తులు పంపిణీ చేయవద్దని.. ఆ తరువాత కన్న పిల్లలే ఆలనా పాలన చూడకపోతే జీవిత చరమాంకంలో దుర్భర జీవితాన్ని గడపాల్సిన ప్రమాదం పొంచి ఉంటుందని తమ తదనంతరం స్వీయ నిర్ణయాల ప్రకారం వారసులకు ఆస్తులు చెందేలా వీలునామా రాసుకోవడం మంచిదని యాదాద్రి భువనగిరి జిల్లా టాస్కా అధ్యక్షుడు ఎర్రగుంట వెంకటేశం సూచించారు. మంగళ వారం యాదగిరిగుట్ట మండలంలోని కాచారం గ్రామంలో గ్రామ శాఖ టాస్కా ( తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ) అధ్యక్షుడు ఇప్ప రాజయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. 150 మంది వయోవృద్ధులకు ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఎర్రగుంట వెంకటేశం తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ చట్ట సంరక్షణ ఉన్నప్పటికీ అవగాహన, చైతన్యం లేకపోవడం వల్ల వయోవృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. జిల్లా టాస్కో దాదాపు 400 వయోవృద్ధుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిందని కొన్నింటిని ఉదాహరించారు. డేకేర్ సెంటర్ల ఏర్పాటు, ఆర్టీసీ, రైల్వేలలో రాయితీ పై ప్రయాణం, ఉచిత వైద్యం, పిల్లలు లేని వయోవృద్ధులను ఆశ్రమాలలో చేర్పించడం వంటి సంక్షేమ కార్యక్రమాల కోసం టాస్కా అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. మండల టాస్కా అధ్యక్షుడు ముడుంబై జయ మోహనాచార్య మాట్లాడుతూ .. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో అతి త్వరలో మండల కేంద్రంలో వయోవృద్ధుల భవన నిర్మాణం కోసం స్థల సేకరణ జరుగుతోందని ఆహుతుల హర్షధ్వానాల మధ్య తెలిపారు.



**టాస్కా నాయకులకు ఘన సన్మానం**

కాచారం గ్రామ టాస్కా శాఖ ఈ సందర్భంగా జిల్లా, మండల, గ్రామ టాస్కా నాయకులను ఘనంగా సన్మానించింది. జిల్లా టాస్కా అధ్యక్షుడు ఎర్రగుంట వెంకటేశం, ప్రధాన కార్యదర్శి దర్గాయి నర్సింగరావు, కోశాధికారి కొంగరి రవీందర్ , కార్యవర్గ సభ్యులు రోమన్, గుంటి యాదగిరి, జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రాగి సహదేవ్, యాదగిరిగుట్ట మండల టాస్కా అధ్యక్షుడు ముడుంబై జయమోహనాచార్య, నాయకులు నూకల సుధాకర్ రెడ్డి, వెలిశాల బ్రహ్మాచారి, కాచారం సర్పంచ్ ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, శ్రీశైలం, ఎడ్ల రామ్ రెడ్డి, ఇప్ప రామకృష్ణ తదితరులను ఘనంగా శాలువాలతో సన్మానించారు. గ్రామ శాఖ టాస్కా అధ్యక్షుడు ఇప్ప రాజయ్య జిల్లా, మండల, గ్రామ శాఖ నాయకులకు, హాజరైన వృద్ధులకు ధన్యవాదాలు తెలిపారు.

# బిసి హాస్టల్ స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలి

## గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ సంక్షేమ శాఖ సంఘం డిమాండ్

**శేరిలింగంపల్లి, మార్చి 17, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
గోపినగర్ లోని శేరిలింగంపల్లి మండల బిసి బాలుర వసతి గృహం స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలని గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్, శేరిలింగంపల్లి మండల తహసిల్దార్ మహిపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, రంగారెడ్డి జిల్లా బిసి డెవలప్మెంట్ అధికారి డిప్యూటీ డైరెక్టర్ కేశురాంలతో పాటు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లకు వినతి పత్రాలు అందజేశారు. వసతి గృహం ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్న ప్రహరి నిర్మాణం చేపట్టడం లేదని సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహానికి రక్షణ లేకపోవడంతో ప్రాంగణం కబ్జాలకు గురవుతుందని, ఇప్పటికైనా



సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బాలుర వసతి గృహం స్థలాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ బస్తీల వాసులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు అమలు, 22 ఏ జీవో రద్దు చేయాలని బిజెపి ఆధ్వర్యంలో ధర్నా



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 17, రాజపేట :** మండల కేంద్రమైన రాజపేటలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని, హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేయడం లేదని, రిజిస్ట్రేషన్ చట్టం 22 ఏ జీవో రద్దు చేయాలని, డిమాండ్ చేస్తూ మంగళవారం రోజున మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాజపేట సర్పంచ్ కోయ మధు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పకీరు రాజేందర్ రెడ్డి, చలమలపల్లి లక్ష్మణ్, మండల బీసీ నాయకులు దాచేపల్లి శ్రీనివాసులు, జనరల్ సెక్రెటరీ మెందు భగవాన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సాధన బోయిన శంకర్, గాండ్ల నర్సింగరావు, నాగపూరి ప్రవీణ్ తధితరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా 56వ శ్రీ సరస్వతీ శిశు మందిర్ వార్షికోత్సవం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 17, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భూర్గంపహాడ్ మండలం లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో 56వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ మంద నాగరాజు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ శిశు మందిర్ పాఠశాల లో నాణ్యమైన విద్యను అందిస్తారని, విద్యతో పాటుగా సంప్రదాయాలను నేర్పుతూ మంచి జీవన శైలిని అందిస్తారని, ఇంత చిన్న వయసులో పిల్లలు చాలా చక్కని ప్రదర్శన చేసారని, పిల్లల కళా నపుణ్యం చూసిన తర్వాత నా మనసు కు ప్రశాంతతను ఇచ్చిందని, ఇకముందు నేను ఈ పాఠశాల కు వస్తూ ఉంటాను, పాఠశాల కు కావలసిన ఎటువంటి సహాయం అయిన చేస్తాను అని అన్నారు. విశిష్ట అతిథులు గా యన్ సి హెచ్. కృష్ణమాచార్యులు, చింతకింది కృష్ణమూర్తి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్, వై వెంకటేశ్వర్లు, ఎలగల కామేశ్వరరావు, బిజ్జం అశోక రెడ్డి, పాఠశాల కార్యదర్శి పోదిల పుల్లయ్య, కోశాధికారి పోదిలా హిమవంతు, విభాగ కార్యదర్శి పిల్లి రాజేశ్వరరావు, వాసవి క్లబ్ ప్రవీణ్, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రాజా శ్రీనివాస్, ప్రధాన ఆచార్య రెడ్డి నాగమల్లిశ్వరి, ఆచార్య బృందం, విద్యార్థి విద్యార్థులు, పోషకులు, హితేషకులు, ప్రబంధ కారిని సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# సారపాక నివాసి కి కళారత్న నేషనల్ అవార్డు ప్రధానం

### దేవులపల్లి సాయికిరణ్ శర్మ కు కళారత్న



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 17, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామం కు చెందిన దేవులపల్లి సాయి కిరణ్ శర్మ కు కళారత్న నేషనల్ అవార్డు రావడం జరిగింది. ఆంధ్రప్రదేశ్లోని తిరుపతిలో జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 18వ నేషనల్ కాన్ఫరెన్స్ బహుజన సాహిత్య అకాడమీ (బియస్ఏ) జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు.సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా దేవులపల్లి సాయికిరణ్ శర్మ చేస్తున్నా సేవలకు గాను కళారత్న నేషనల్ అవార్డును అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ శ్రీ గాయత్రి జ్యోతిష కేంద్రం అనే ఒక సంస్థను స్థాపించి దీని ద్వారా అనేకమంది కి జ్యోతిష్యం చెబుతూ, ఈ సంస్థ ద్వారా క్విజ్ పోటీలు నిర్వహించి, గెలిచిన వారికి బహుమతులను అందజేయడం జరిగింది. పురాణాలు, ఆధ్యాత్మికంగా వారికి తెలియని విషయాలను తెలియజేస్తూ వారిని సన్మార్గంలో ఉంచుతూ సమాజ సేవ చేస్తున్నందుకు గాను నాకు ఈ అవార్డు రావడం జరిగింది అని, మేము చేస్తున్న సేవలను గుర్తించి అవార్డు ప్రధానం చేసిన బహుజన సాహిత్య అకాడమీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తు లో శ్రీ గాయత్రి జ్యోతిష కేంద్రం ద్వారా పేదలకు కూడా ఉచితంగా సర్వీసు చేస్తానని తెలియజేశారు.

## ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగ జరుపుకోవాలి : సీఐ మాదాసు శంకర్ గౌడ్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 17, రాజపేట :** మతసామరస్యానికి ప్రతీక అయిన రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని యాదగిరిగుట్ట రూరల్ సీఐ మాదాసు శంకర్ గౌడ్ అన్నారు. మంగళవారం రోజున రాజాపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో ముస్లిం హిందూ సోదరులతో కలిసి పీస్ కమిటీ లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సై లింగారెడ్డి ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉగాది పర్వదిన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 17 :**
తెలుగు ప్రజల నూతన సంవత్సర ఆరంభం, తొలి పండుగ ఉగాది పర్వదినం పురస్కరించుకొని మార్చి 19వ తేదీన పటాన్చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ హనుమాన్ దేవాలయంలో ఉగాది పర్వదిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఉగాది పర్వదినం సందర్భంగా పటాన్చెరువు పట్టణంలోని చైతన్య నగర్ హనుమాన్ దేవాలయంలో గ్రామపుర ప్రముఖుల సమక్షంలో ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 6 గంటలకు హనుమాన్ దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, కుంకుమ, సింధూర అర్చనం, నూతన వస్త్రాలంకరణ వేడుకలు నిర్వహించడంతోపాటు.. సాయంత్రం ఐదు గంటలకు శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగ పట్టణం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని ప్రజలందరూ భారీ సంఖ్యలో హాజరై పర్వదిన వేడుకలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు బాయికాడి విజయ్ కుమార్, సభ్యులు వంగారి అశోక్, చంద్రశేఖర్, గోలి మల్లేష్, మల్లేష్ యాదవ్, గుండమల్ల రాజు, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పటాన్చెరు మార్కెట్ కమిటీ నూతన పాలక మండలికి ఘన సన్మానం

### రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి: మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజు



**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 17:**
పటాన్చెరు నియోజకవర్గ మార్కెట్ కమిటీ నూతన పాలక మండలికి మర్యాదపూర్వక సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శివానందం, వైస్ చైర్మన్ రాజశేఖర్ డైరెక్టర్ లు హమీద్,సందీప్ లను మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజు మరియు చిన్న ముదిరాజ్, సందీప్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బాలరాజు మాట్లాడుతూ.. నూతన పాలక మండలి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా రైతులకు మార్కెట్ యార్డులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. మార్కెట్ కార్యకలాపాల్లో పారదర్శకతను పాటిస్తూ, రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలోని రైతుల అవసరాలకు అనుగుణంగా మార్కెట్ కమిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నవాత్ -ఏ-ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి, మార్చి 17, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని హఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని హఫీజ్పెట్ లో సీనియర్ నాయకులు గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్ – ఏ – ఇఫ్తార్ విందు కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దేవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం, సంస్కారం అలవడుతుందని, మతసామరస్యానికి ప్రతీక అందరూ కల్సి ఉండాలని, ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగినది అని, పేద ముస్లిం కుటుంబాలకు పండుగ రోజున వెలితి లేకుండా, వారికీ ఎటువంటి లోటులేకుండా పండుగను సంతోషకరంగా జరుపుకోవాలని చెప్పడం జరిగినది. రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మసీదులకు ఈదుగలకు అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయించడం, పండుగ



సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని, ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా ఆలయ చోరీ ముఠాను పట్టుకున్న రామచంద్రపురం పోలీసులు

**రామచంద్రపురం, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 17 :**
సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పరిధిలోని అశోక్ నగర్‌లో శ్రీ వరసిద్ధి వినాయక ఆలయంలో ఈ నెల 10వ తేదీన జరిగిన దొంగతనం కేసును రామచంద్రాపురం పోలీసులు వేగంగా ఛేదించారు. ఆలయ నిర్వాహకుడి ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వీరు కందద మహేందర్ రెడ్డి (27 కేసులు), ఉప్పు సాయి కుమార్ (11 కేసులు), నమలి శ్రీనివాస్ (10 కేసులు)గా గుర్తించబడ్డారు. ఈ ముఠా ఆలయాల వద్ద ముందుగా రెక్కీ చేసి, సీసీటీవీ లేకపోవడం, భద్రతా లోపాలు ఉన్నవి ఎంపిక చేసుకునేది. రాత్రి వేళల్లో చోరీలకు పాల్పడి బంగారం, వెండి ఆభరణాలు అపహరించేది. పోలీసులు వీరి నుంచి 6.2 తులాల బంగారం, 8 కిలోల వెండి (కిరీటం, నాగభరణం, పూజా సామగ్రి సహా) స్వాధీనం చేసుకున్నారు. పోలీసు సూచనలుఆలయ నిర్వాహకులు తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు, భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసులు హెచ్చరించారు. శేరిలింగంపల్లి జోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, అదనపు డీసీపీ ఉదయ్ రెడ్డి పర్యవేక్షణలో ఆర్సీపురం పోలీసు బృందం ఈ కేసు ఛేదించింది. అనుమానాస్పద వ్యక్తులను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు పిలుపునిచ్చారు. బృందాన్ని డీసీపీ అభినందించారు.



## ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు సమర్థవంతంగా అందించాలి : కలెక్టర్ ప్రావీణ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 17, సంగారెడ్డి ప్రతినిధి:** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. మంగళవారం నారాయణఖేడ్ పట్టణంలోని బస్తీ దవాఖాన, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, శెట్కార్ గ్రౌండ్స్ మరియు ప్రభుత్వ ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహాన్ని కలెక్టర్ నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యులు మరియు సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ ఓపీకి వచ్చే రోగుల వివరాలపై ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయానికి అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారా అన్న విషయాన్ని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ గదిలో మందుల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి అవసరమైన అన్ని ఔషధాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఆసుపత్రినీ , పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం నారాయణఖేడ్‌లోని శెట్కార్ గ్రౌండ్స్‌ను సందర్శించి పరిశీలించారు. ఇండోర్ స్టేడియం నిర్మాణానికి మరియు అవసరమైన మరమ్మత్తులకు అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. స్టేడియం వినియోగానికి డైలీ రెంట్‌ను నిర్ణయించాలని, స్టేడియం పరిధిలో ఉన్న షాపుల రెంట్ బకాయిలను వసూలు చేయాలని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డికి ఆదేశించారు. తదనంతరం ప్రభుత్వ ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహాన్ని సందర్శించి పరిశీలించారు. హాస్టల్‌లో ఉన్న రూఫ్ లీకేజీ, డ్రైనేజీ తదితర మరమ్మత్తులకు అవసరమైన అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఈడబ్ల్యూఐడీసీ ఏఈకి ఆదేశించారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ ఉమా హారతి, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అవినాష్ నాయక్, తహసిల్దార్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## ఆరు గ్యారెంటీలు అమలు చేయాడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 17, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** భారతీయ జనతా బీజేపీ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య లు మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీ ల అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అన్నారు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు ఇస్తామని చెప్పి అనేక కొర్రీలు పెట్టి ఇవ్వడం లేదన్నారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కూడా చేయలేదని ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం కొత్త పింఛన్లు మంజూరు చేయాలన్నారు. అనంతరం తాసీల్దార్ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటిపల్లి సత్యనారాయణ, గంధమల్ల మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజు నరేష్ గొపగాని ప్రసాద్ గౌడ్, దేవరకొండ నారాయణ, సీనియర్ నాయకులు, బంధారపు మల్లేశ్, తాళ్ళ భాస్కర్ రెడ్డి, భువనగిరి శ్యామ్, దొమ్మాట ప్రభాకర్, ఆలేటి కర్ణ, పలుగుల సురేష, బోడ బుచ్చిబాబు, దేవర మంజుల గుండె నర్సింహులు, బొమ్మ నరేష్, బండకింది సాయి, కర్రె శ్యామ్, గడ్డమీది శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

## 22ఏ, పిఓటి యాక్ట్ ను రద్దు చేయాలి : మాజీ సర్పంచ్ బోళ్ళ కొండల్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 17, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** రిజిస్ట్రేషన్ల చట్టం 22ఏ, పిఓటి యాక్ట్ 1908 లో భాగంగా రాజపేట మండలం రేణికుంట గ్రామంలో కొత్త కాలనీ సర్వే నెం. 356,357 లో ఉన్నటువంటి నివాస గృహాలను ఎలాంటి క్రయవిక్రయాలు జరపకుండా నిషేధిత ఆస్తుల జాబితా లో చేర్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ పత్రిక సమావేశంలో సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ బోళ్ళ కొండల్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వం పై పలు ఆరోపణలు చేయడం జరిగింది. దాదాపు 70 సంవత్సరాల క్రితం స్థలాలను కొనుగోలు చేసి లక్షల రూపాయలు వెచ్చించి భవనాలను నిర్మించుకోవడం జరిగిందని ఈరోజు అకస్మాత్తుగా అవన్నీ కూడా ప్రభుత్వ స్థలాలని వాటిని ఎవరు కూడా క్రయ విక్రయాలు జరపకుండా అవసరానికి ఏ ఒక్క బ్యాంకు కూడా లోన్స్ మంజూరు చేయకుండా నిషేధించడాన్ని తీవ్రంగా ఖండించడం జరిగింది. తద్వారా ఆ ఇంటికి ఎలాంటి విలువ లేకుండా వారందరూ కూడా నష్టపోయేటువంటి అవకాశం ఉందని వెంటనే వాటిని నిషేధిత జాబితా నుండి తొలగించాలని లేనిపక్షంలో బాధితుల తరపున పోరాటం చేస్తుందని అవసరమైతే త్వరలోనే బాధితులందరినీ కలుపుకొని ఎమ్మార్వో ని మరియు జిల్లా కలెక్టర్ ని కూడా కలిసి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. దీని ప్రకారం కొంత కాలం క్రితం గ్రామపంచాయతీ వారు కొలతలు (రివిజన్) చేపించి నప్పుడు అన్ని అవకతవకలు పాల్పడినారు కొందరికి ఎక్కువ రికార్డ్ చేశారు. కొందరికి తక్కువ రికార్డ్ చేశారు. దీనిపై విచారణ చేసి సరిచేయాలి ఈ జీవోను గ్రామపంచాయతీ ఎలక్షన్లకు ముందే జారీ చేసిన ఇప్పటివరకు దాన్ని విడుదల చేయకపోవడంలో ప్రభుత్వ ఆంతర్యం ఏమిటని పేద ప్రజల బ్రతుకులతో ఆటలాడుకుంటె చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినప్పటి నుండి ఏదో రకంగా పేద ప్రజలను ఇబ్బందులు పెడుతూనే ఉందని దానికి తగిన మూల్యం తప్పక చెల్లించుకోవలసి వస్తుందని హితవు పలికారు. త్వరలోనే బాధితులు అందరిని కలిసి కార్యాచరణ ప్రకటిస్తానని



తెలియజేయడం జరిగింది.

## పాడిపశువులకు జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల పంపిణి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 17, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** రాజపేట మండలం మల్లగూడెం గ్రామంలో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ యం.చంద్రారెడ్డి మాట్లాడుతూ పాడి రైతు సోదరులందరూ పాడిపశువులకు, దూడలకు గాలికుంటు టీకాలు తప్పకుండా ఇప్పించుకోవాలని అన్నారు . గాలికుంటు వ్యాధి వలన ఆర్థికంగా నష్టపోతున్నారని, ఆవుల్లో గేదెల్లో ఈ వ్యాధి వలన పాల ఉత్పత్తి తగ్గి, మేత తినకపోవడం, జ్వరంతో బాధపడడం, చూడు గేదెలు, ఆవులు ఈడ్చుకు పోవడం, పనిచేసే ఎద్దులు, కోడెదూడలు పని చేసే సామర్థ్యం తగ్గిపోవడం జరుగుతుందన్నారు. వేసవి కాలంలో పాడి పశువులు బయట ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటం వలన వడదెబ్బకు గురై అవకాశం ఎక్కువగా ఉంటుందని, దీని వలన మేత తీసుకోవడం తగ్గిపోవడం, ఆకలి తగ్గిపోవడం, పాల ఉత్పత్తి తగ్గిపోవడం, శరీర ఉష్ణోగ్రత అధికమై అనగా 105 డిగ్రీ ఫారెన్ హిట్ వరకు పెరిగే అవకాశం ఉండడశీ వలన రైతు సోదరులందరూ పాడిపశువులను ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల మధ్యలో పచ్చిమేత, ఎండు మేత, దాన ఖనిజలవణ మిశ్రమం ఇవ్వాలన్నారు. అదేవిధంగా ప్రతి పాడి పశువుకు 70 నుంచి 100 లీటర్ల మంచినీరు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలన్నారు . పశువుల షెడ్డులో లేదా పశువుల పాకలో ఫ్యాన్లు గాని ఫాగర్స్ గాని అమర్చాలి. షెడ్డు పైన రేకులకు తెల్లని రంగు గల పెయింట్ వేయాలని లేదా ఎండు చొప్ప, జనుముగాని ఎండిన వరిగడ్డి గాని రేకుల మీద పరచాలని, దీనివలన కొంతవరకు చల్లదనం షెడ్ లోపల ఏర్పడుతుందన్నారు అదేవిధంగా షెడ్డు చుట్టుపక్కల పచ్చని చెట్లు నాటినట్లయితే వేసేవి కాలంలో పెరిగే ఉష్ణోగ్రతల నుంచి వడదెబ్బ నుంచి పాడిపశువులను రక్షించుకోవచ్చునని మండల పశు వైద్యాధికారి డాక్టర్ యం చంద్రారెడ్డి



తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లగూడెం పాల ఉత్పతిదారుల సహకార సంఘం చైర్మన్, సర్పంచ్ జన్నపల్లి బాలరాజు రెడ్డి, పశు వైద్య సిబ్బంది కల్నే రవి, సిద్దులు, తిప్పర్తి శ్రీకాంత్, గోపాలమిత్రులు బర్మ రాంచందర్ పాల్గొన్నారు.

## మోటకొండూరు మండల కేంద్రంలో ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 17, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం కుటుంబాలకు అందజేస్తున్న రంజాన్ తోఫా కిట్లను మోటకొండూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు గాంగపురం మల్లేశం ఆధ్వర్యంలో ముస్లిం కుటుంబలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూమండ్ల శ్రీనివాస్, మోటకొండూర్ ఉప సర్పంచ్ వంగల నిఖిత మహేందర్, వార్డు మెంబర్ వంగపల్లి సౌందర్య మహేందర్, వార్డు మెంబర్ బుగ్గ సిద్దులు, గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమరయ్య, నెమ్మాణి సుబ్రహ్మణ్యం కొల్లూరి యాదగిరి, మండల నాయకులు వంగాల మల్లేష్, బల్ద సిద్ధులు, బొట్ల నాగులు, బల్ద మధు, నక్కిర్త ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోపా పంపిణీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 17, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామంలో ప్రభుత్వ విప్, అలెరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, బీర్ల ఫౌండేషన్ ఛైర్మెన్ బీర్ల అనిత సహకారంతో మాటూరు గ్రామ ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్ లను గ్రామ సర్పంచ్ జన్నే సిద్ధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు అనంతుల లక్ష్మారెడ్డి, నాయకులు బొడ్డు శ్రీను, బంద్రు సిద్ధులు, గంగరాజు అశోక్, అంబాల సోమయ్య గౌడ్, బైరపాక పర్శరములు, జన్నే నరేష్, జంపాల చందు, దడిగే శంకర్, బంద్రు కిష్టయ్య ,బైరపాక నర్సయ్య, జన్నే రాజు, మటూరి బాలరాజు, అంబాల శ్రీకాంత్, బైరపాక కృష్ణ, బైరపాక సతీష్, ఎరుకలి విగ్నేష్, మంతపురి ఉమేష్, మహబూబ్, చాంద్ మియా రజియా, అబేదా, అబ్బు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాలను అందజెసిన ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 17, యాదాద్రి భువనగిరి ప్రతినిధి** : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రంజాన్ పండగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశానుసారం మంగళవారం రాష్ట్ర ప్రజా ప్రభుత్వం తరుపున తుర్కపల్లి మండలంలోని వివిధ గ్రామాల ముస్లిం సోదర సోదరి మణులకు రంజాన్ తోఫాను మండల తహసీల్దార్ కార్యాలయానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి తోఫాను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ సోమల్ల వెంకటేష్ మరియు వివిధ గ్రామాల సర్పంచ్ లు ,ఆర్ఐ లు , సీనియర్ అసిస్టెంట్ మరియు కార్యాలయ సిబ్బంది , మజీద్ కమిటీ సభ్యులు మరియు తుర్కపల్లి మండల నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## ఘనంగా మాజీ ఉపసర్పంచ్ కూతురు లింగం జన్మదిన వేడుకలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్**

మార్చ్ 17, రాజపేట : రాజపేట మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ మాజీ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, ఎస్సీ సెల్ నాయకులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కూతురు లింగం జన్మదినం సందర్భంగా మంగళవారం రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ గోత్రనామార్చనలు చేసి తీర్థ ప్రసాద వితరణ శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కారం చేసి ఆశీర్వదించారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి చేనేత శాలువాతో సత్కరించి మిఠాయి అందజేశారు. సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం, రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ పలువురు నాయకులు కూతురు లింగం కు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.

## అంగన్వాడి కేంద్రానికి దాతలు చేయుత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 17, భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లా లోని అశ్వరావుపేట మున్సిపాలిటీ లో పేరాయి గూడెం అంగన్వాడి కేంద్రానికి తమ వంతు అభివృద్ధి రూపకల్పనగా ముందడుగు వేస్తూ స్థానిక అంగన్వాడీ కేంద్రానికి నీటి సదుపాయ సంబంధిచిన వస్తువులతో సహా కొంత వస్తు విరాళాలను పలువురు దాతలు అందించారు దీనిలో భాగంగా పంధకొండవ వార్డ్ కౌన్సిలర్ నార్లపాటి మహేష్ వాటర్ స్టోరేజ్ కి సంబంధించిన మెటీరియల్ అందజేశారు నిమ్మల మోహన్రావు నాలుగు కుర్చీలు షేక్ ఫాతిమా పలకలు బలపాలు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సెక్టార్ సూపర్వైజర్ జాఫియా స్థానిక అంగన్వాడి టీచర్ సౌదా పలువురు పాల్గొన్నారు.

## 500 కోట్ల భోజనాలు: అక్షయపాత్రకు సీఎం చంద్రబాబు ప్రశంసలు



అక్షయపాత్ర ఫౌండేషన్ సేవలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మనస్ఫూర్తిగా అభినందించారు. సంస్థ 25 ఏళ్లు పూర్తి చేసుకోవడంతో పాటు, 500 కోట్ల భోజనాలు అందించిన అద్భుతమైన మైలురాయిని చేరుకోవడంపై ఆయన ప్రశంసలు కురిపించారు. మానవసేవ ద్వారా, ముఖ్యంగా నిరుపేదలకు అండగా నిలవడం ద్వారా ఉత్తమ ప్రపంచాన్ని నిర్మించగలమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారి సమక్షంలో రాష్ట్రపతి భవన్‌లో ఈ మైలురాయిని చేరుకోవడం అభినందనీయం. అక్షయపాత్ర సమాజానికి, ముఖ్యంగా పిల్లలకు అందిస్తున్న సేవలు ఎనలేనివి" అని పేర్కొన్నారు. పీఎం పోషణ్ వంటి కార్యక్రమాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో అన్నా క్యాంటీన్ల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు భోజనం అందించడంలో అక్షయపాత్ర కీలక భాగస్వామిగా ఉందని ఆయన గుర్తుచేశారు. దేశ భవిష్యత్తుకు పోషణ అందిస్తున్న ఈ సంస్థ సేవలు "సుపోషిత్, సుశిక్షిత్, వికసిత్ భారత్" నిర్మాణానికి దోహదపడుతున్నాయని చంద్రబాబు కొనియాడారు. భవిష్యత్తులోనూ అక్షయపాత్ర మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# టీచర్ గా మారిన సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 17, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని జేతురం తండ గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ తన గ్రామంలోని 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు దృష్టిలో ఉంచుకొని తనే స్వయంగా తండాలోని స్కూల్లో వారికి విద్య బోధనలు చేస్తూ, ఎగ్జామ్ కి ఏ విధంగా ప్రిపేర్ అవ్వాలి, ఏ విధంగా ప్రజెంటేషన్ చేయాలి, వారి యొక్క సబ్జెక్టులోని డౌట్ లను తీరుస్తూ, ఇంగ్లీష్, గణితం, ఫిజిక్స్, వివిధ సబ్జెక్టులో వారికి బోధిస్తూ.... వారితో పాటు అక్కడే కూర్చొని విద్య యొక్క అవశ్యకతను తెలియజేస్తూ ఎప్పటికప్పుడు వారిని ఉత్తేజపరుస్తూ మోటివేషన్ చేస్తున్నాడు, పిల్లల తల్లిదండ్రులు కూడా చాలా సంతోషంగా భావిస్తున్నారు, అతన్ని ఆదర్శంగా తీసుకొని మిగతా గ్రామాల యువకులు కూడా ఆచరిస్తున్నారు, చదువు కున్నవాడు సర్పంచ్ ఐతే ఎలా ఉంటుందో నిరూపిస్తున్నారు.

## శ్రీ తిరుమలనాథ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేకత పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 17, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** యాదాద్రి భువంగిరి జిల్లా, బొమ్మలరామారం మండలం, చీకటిమామిడి గ్రామంలో జరుగుతున్న శ్రీ తిరుమలనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేకత పూజలు నిర్వహించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి మరియు మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపిపి సుధీర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ నాగరాజు, మాజీ సర్పంచ్ మచ్చ వసంత - శ్రీనివాస్ గౌడ్, మల్లేష్, బాల్ సింగ్, పాచ్య నాయక్, తోంట సత్యనారాయణ, వంశీ, శాంత చారి మరియు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హోటల్స్, దాబాలపై సివిల్ సప్లై అధికారుల దాడులు

### 15 డొమెస్టిక్ సిలిండర్‌లను సీజ్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 17, చిట్యాల:** చిట్యాల పట్టణ కేంద్రంలోని పలు హోటల్స్ దాబాలపై సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మరియు టాస్క్ ఫోర్స్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో 15 డొమెస్టిక్ సిలిండర్‌లను సీజ్ చేశారు. ఒకపక్క గ్యాస్ సిలిండర్ల కొరత విపరీతంగా ఏర్పడి గృహ వినియోగదారులు సిలిండర్లు లభించక అవస్థలు పడుతుంటే మరోపక్క చిట్యాల పట్టణ పరిధిలోని హోటల్స్, దాబాల యజమానులు యధేచ్చగా డొమెస్టిక్ సిలిండర్ లను తమ వ్యాపారాలకు వినియోగిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా పౌర సరఫరా అధికారి పి వెంకటేష్ ఆదేశాల మేరకు మంగళవారం సంబంధిత శాఖ అధికారులు దాడులు నిర్వహించి 15 గృహ వినియోగ సిలిండర్లను సీజ్ చేశారు. ఈ దాడులలో సివిల్ సప్లై అధికారులు స్టేట్ టాస్క్ ఫోర్స్ టీం, నల్గొండ డిసిఎస్ఓ, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ లు ఏ దీపక్, ఆర్ సైదులు గౌడ్, ఆర్ జ్యోతి, ఎస్డి మోబిన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎస్ రవీందర్ రెడ్డి, ఏ సైదులు కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# డిజిటల్ యుగంలో ఫ్యాక్ట్ చెకింగ్ కీలకం : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

### వార్తలాప్ వర్క్ షాప్ తో జర్నలిస్టులకు ఆధునిక సాంకేతికతపై అవగాహన

### పి ఐ బి అడిషనల్ డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్







**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 17, సంగారెడ్డి ప్రతినిధి :**
ప్రస్తుత డిజిటల్ యుగంలో తప్పుడు సమాచారం వేగంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో ఫ్యాక్ట్ చెకింగ్‌కు అత్యంత ప్రాధాన్యం పెరిగిందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. కృత్రిమ మేధస్సు ద్వారా తయారవుతున్న కంటెంట్, తప్పుదారి పట్టించే చిత్రాలు, తప్పుడు సమాచారాన్ని గుర్తించి నిజమైన వార్తలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని ఆమె అన్నారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో హైదరాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో "వార్తలాప్" పేరుతో జర్నలిస్టులకు ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగ ఆధారిత హింస, మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, జర్నలిజంలో కృత్రిమ మేధస్సు వినియోగం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన సుమారు 130 మంది జర్నలిస్టులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, డిజిటల్ యుగంలో ఫ్యాక్ట్ చెకింగ్‌కు అత్యంత ప్రాధాన్యం పెరిగిందన్నారు. చిన్న తప్పుదారి పట్టించే సమాచారం కూడా సమాజంలో భయం, ప్రజల నమ్మకంపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని పేర్కొన్నారు. మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంలాంటిదని పేర్కొన్నారు. ప్రభుత్వ పాలసీలు, పథకాలు మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని ఆమె అన్నారు. జర్నలిస్టులు నైతిక విలువలతో కూడిన నాణ్యమైన వార్తలను అందించాలని సూచించారు. ఈ తరహా వర్క్‌షాప్‌లు జర్నలిస్టులు నూతన పరిజ్ఞానాన్ని తెలుసుకుని తమ వృత్తిపరమైన సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు.



పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖల అధికారిక సమాచారాన్ని ప్రజలకు ఖచ్చితంగా చేరవేయడంలో పీఐబీ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు విస్తరిస్తున్న ఈ కాలంలో తప్పుడు వార్తలను గుర్తించి ఖండించడంలో పీఐబీ ఫ్యాక్ట్ చెక్ యూనిట్ ముఖ్యమైన బాధ్యత నిర్వర్తిస్తున్నదని తెలిపారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ద్వారా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల గురించి ఆమె వివరించారు. లింగ సమానత్వం మరియు మహిళల సంక్షేమ పథకాలపై సీనియర్ జర్నలిస్టు సజయ కాకర్ల మాట్లాడుతూ, లింగ సమానత్వం కుటుంబం నుంచే ప్రారంభం కావాలని, పిల్లల్లో సరైన దృక్పథాన్ని తల్లిదండ్రులు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశాలపై అవగాహన కల్పించడంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకమని చెప్పారు. జర్నలిజంలో ఏ ఐ వినియోగంపై సత్యప్రియ వివరించారు. నోట్‌బుక్ కేఎల్ఎం, చాట్ జీపీటీ, గూగుల్ పిన్‌పాయింట్, ఎలెవన్ లాబ్స్, జెమినీ ఏ ఐ వంటి పలు ఏ ఐ సాధనాలను ఎలా ఉపయోగించాలో వివరించారు. అయితే ఏ ఐ వేదికలపై వ్యక్తిగత లేదా సున్నితమైన సమాచారాన్ని పంచుకోవడంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వర్క్‌షాప్ ముగింపులో జర్నలిస్టులతో ప్రశ్నోత్తర కార్యక్రమం నిర్వహించారు. జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు పి ఐ బి అదనపు డైరెక్టర్ జనరల్ సమాధానాలు ఇచ్చి, వారి సూచనలు మరియు అభిప్రాయాలను సంబంధిత మంత్రిత్వ శాఖలకు చేరవేస్తామని హామీ ఇచ్చారు



# సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా బేటీ జన్మోత్సవ కార్యక్రమం






**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 17, సంగారెడ్డి ప్రతినిధి:**
మంగళవారం నాడు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, మహిళా సాధికారత కేంద్రం సహకారంతో బేటీ జన్మోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పుట్టిన ఆడ శిశువులను గౌరవిస్తూ బేటీ జన్మోత్సవ కిట్లు మరియు ప్రశంసాపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డీడబ్ల్యూఓ మరియు డీఎంహెచ్ఓ మాట్లాడుతూ, ఆడపిల్లలు మరియు మగపిల్లలను సమానంగా చూడాల్సిన అవసరాన్ని వివరించారు. సమాజంలో ఆడపిల్లల పట్ల గౌరవం పెంపొందించాల్సిన అవసరాన్ని, బాలికల విద్య, ఆరోగ్యం మరియు భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. అలాగే పుట్టిన శిశువులకు తల్లి పాల ప్రాముఖ్యతను వివరించి, మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లి పాలనే ఇవ్వాలని అవగాహన కల్పించారు. అదనంగా, అవసరమైన సందర్భాల్లో మహిళా సాధికారత కేంద్రం సేవలను వినియోగించుకోవాలని సూచించారు. బాలికల హక్కుల పరిరక్షణ, పోషణ మరియు విద్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ద్వారా సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ నాగనిర్మల, మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి , ఆసుపత్రి సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. అదే విధంగా పటాన్చెరువ్ ఏరియా ఆస్పత్రిలో ఈ కిట్స్ అందించడం జరిగింది.

# హైదరాబాద్‌లో రూ.1,650 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

హైదరాబాద్ నగరంలో వేర్వేరు ప్రాంతాల్లో రూ.1,650 కోట్ల విలువైన 11 ఎకరాల భూమిని హైడ్రా కాపాడింది. ఇందులో 2 ఎకరాలు పార్కు కోసం, 5 ఎకరాలు శ్మశాన వాటిక కోసం, 4 ఎకరాల డంప్ యార్డుకు చెందినదిగా ఉంది. రంగరెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ విలేజ్‌లోని సెంట్రల్ పార్కు కాలనీలో పార్కు కోసం 2 ఎకరాలు కేటాయించారు. సర్వే నంబరు 110/1 లో 148 ప్లాట్లతో 16 ఎకరాల మేర సెంట్రల్ పార్కు కాలనీ ఫేజ్-1 పేరుతో 1998లో లే ఔట్ వేశారు. ఇందులో 2 ఎకరాలను పార్కు కోసం కేటాయించగా, మున్సిపల్ అధికారులు పార్కు స్థలంగా హద్దులు నిర్ధారించి ప్రహరీ కూడా నిర్మించారు. పార్కు కోసం కేటాయించిన భూమి తమదంటూ కొంతమంది ఆక్రమించే ప్రయత్నం చేశారు. హైడ్రా ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులతో కలసి హైడ్రా క్షేత్రస్థాయిలో పరిశీలించింది. 2 ఎకరాల పార్కు స్థలంగా నిర్ధారించింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం పార్కులో తాత్కలికంగా వేసిన షెడ్డులను తొలగించింది. 2 ఎకరాల పార్కు స్థలం చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. పార్కు స్థలంగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది.

**ప్రగతినగర్‌లో 9 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా**

ప్రగతినగర్‌లోని అంబీర్ చెరువుకు ఆనుకుని ఉన్న 5 ఎకరాల శ్మశానవాటిక, పక్కనే ఉన్న 4 ఎకరాల డంపింగ్ యార్డు ఆక్రమణలకు గురౌతున్నాయనే ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టింది. రెవెన్యూ, జీహెచ్ ఎంసీ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో విచారించింది. కూకట్‌పల్లి మండలంలోని బాగామేరి విలేజ్ సర్వే నంబరు 103లో ఉన్న ఈ భూమిని శ్మశానవాటికకు, చెత్త డంపింగ్ యార్డుకు కేటాయించిందిగా నిర్ధారించుకుంది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు 9 ఎకరాల భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. 5 ఎకరాలలో శ్మశాన వాటిక స్థలంగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. ఆ పక్కనే ఉన్న 4 ఎకరాల్లో ప్రభుత్వ స్థలంగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది.



### భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి

# సమగ్ర భూ రీసర్వే చేయించుకోవాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 17, సంగారెడ్డి ప్రతినిధి:**
భూములకు సంబంధించిన వివాదాలు తగ్గించి రైతులకు స్పష్టమైన హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ రీసర్వే కార్యక్రమంలో రైతులు తప్పనిసరిగా పాల్గొని తమ భూములను రీ సర్వే చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. భూములకు సంబంధించిన సమస్యలు, సరిహద్దు వివాదాలు తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ రీసర్వే కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు. మంగళవారం నాగలిగిద్ద మండలంలోని వల్లూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని భూముల రీసర్వేపై గ్రామ ప్రజలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో ఎంపిక చేసిన 17 గ్రామాల్లో సమగ్ర భూ రీసర్వే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ మరియు అటవీశాఖ అధికారుల సమన్వయంతో ఆధునిక రోవర్ సాంకేతికతను వినియోగించి వ్యవసాయ భూముల రీసర్వే నిర్వహించి, భూముల ఖచ్చితమైన హద్దులను నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత భూములపై ఉన్న అనేక వివాదాలు తగ్గి రైతులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. భూముల కొలతలు సరిగ్గా నమోదు చేయడం వల్ల భవిష్యత్తులో భూ రికార్డుల నిర్వహణ సులభతరం అవుతుందని, రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ భూములను రీసర్వే చేయించుకుంటే భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అవినాష్ నాయక్, తహసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్, గ్రామ ప్రజలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## సంగారెడ్డి జిల్లా పోలీసు ముస్లిం సిబ్బందికి ఇఫ్తార్ విందు

### జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 17, సంగారెడ్డి ప్రతినిధి:** ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ మాట్లాడుతూ... ముస్లింలా పవిత్ర మాసం రంజాన్ అని, రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్దలతో, నిష్టగా ఉపవాస దీక్ష చేస్తారని అన్నారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లో తొమ్మిదవ నెల అయిన పవిత్ర రంజాన్ మాసంలో రోజువారీ ఉపవాసాన్ని ముగించడానికి, సూర్యాస్తమయం తర్వాత మగ్రిబ్ ప్రార్థన అనంతరం తీసుకునే పండ్లు, ఫలహారం భోజనమే ఇఫ్తార్.. అని తెలిపారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం నాడు జిల్లా పోలీసు మోటర్ వెహికల్ సెక్షన్ నందు జిల్లా పోలీసులకు 'దావత్-ఇ-ఇఫ్తార్'ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ విందులో జిల్లా పోలీసు అధికారులతో పాటు ముస్లిం సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని, ఉపవాస దీక్ష ను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంబడి అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావ్, డిఎస్పీ సత్యయ్య గౌడ్, ప్రభాకర్, సురేందర్ రెడ్డి, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్ రమేష్, రాము నాయుడు, రామకృష్ణ రెడ్డి, క్రాంతి కుమార్, ఆర్ఐలు రాజశేఖర్ రెడ్డి, డానియెల్, శ్రీనివాస్ రావ్, ముస్లిం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## వారణాసిలో కలకలం: గంగానదిలో ఇఫ్తార్ విందు.. 14 మంది అరెస్ట్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 17, వారణాసి :**
కాశీలోని పవిత్ర గంగా నది మధ్యలో ఒక పడవపై ఇఫ్తార్ విందు నిర్వహించడం వివాదానికి దారితీసింది. పడవపై చికెన్ బిర్యానీ తింటూ, మిగిలిపోయిన ఎముకలను నదిలోకి విసిరినట్లు ఆరోపణలతో ఓ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో స్థానికులు, హిందూ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ ఘటనపై స్పందించిన వారణాసి పోలీసులు 14 మందిని అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. సోమవారం సాయంత్రం కొంతమంది యువకులు అస్సీ ఘాట్ నుండి నమో ఘాట్ వరకు ప్రయాణించేలా ఒక పెద్ద పడవను బుక్ చేసుకున్నారు. పడవ ప్రయాణంలో ఉండగానే వారు నమాజ్ నిర్వహించి, అనంతరం ఇఫ్తార్ విందు చేసుకున్నారు. అయితే, ఈ విందులో పండ్లు, డ్రై ఫ్రూట్స్‌తో పాటు చికెన్ బిర్యానీని కూడా వడ్డించారు. పడవలో ఉన్నవారు మాంసాహారం తింటూ, ఆ వ్యర్థాలను పవిత్రంగా భావించే గంగా నదిలో పారవేశారని ఆరోపణలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో బీజేపీ యువమోర్చా నగర అధ్యక్షుడు రజత్ జైస్వాల్ కోత్వాలీ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కోట్లాది మంది ఆరాధ్య దైవంగా భావించే గంగా నదిలో మాంసాహారం భుజించడం, వ్యర్థాలను నదిలో వేయడం ద్వారా తమ మతపరమైన మనోభావాలను దెబ్బతీశారని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఏసీపీ (కోత్వాలీ) విజయ్ ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ.. ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించాం. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, నది పవిత్రతను కాపాడేందుకు నిందితులను గుర్తించి ఎనిమిది గంటల్లోనే 14 మందిని అదుపులోకి తీసుకున్నాం అని తెలిపారు. కాగా, ఆధ్యాత్మిక రాజధానిగా పిలువబడే వారణాసిలో గంగా నది పరిసరాల్లో, నదిపై మాంసాహారం, మద్యం సేవించడంపై కఠినమైన నిషేధం ఉంది. నిందితులతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా అనుమతించిన పడవ నిర్వాహకునిపై కూడా పోలీసులు చర్యలు చేపట్టారు. అతని లైసెన్స్‌ను రద్దు చేయాలని అధికారులు భావిస్తున్నారు.





## సినీ నటి రేణు దేశాయ్ పై అభ్యంతరకరమైన పోస్టులు.. నిందితుడు అరెస్ట్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 17, శేరిలింగంపల్లి:** సినీ నటి రేణు దేశాయ్ పై సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లో అభ్యంతరకరమై పోస్ట్‌లు పెట్టిన వ్యక్తిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. బ్యాడ్ కంటెంట్‌ను పోస్ట్ చేసిన నిందితుడిని గుర్తించి అరెస్టు చేయాలని రేణు దేశాయ్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. దీంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడిని సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న కోటిపల్లి వెంకన్నగా గుర్తించారు. అతను తన ఖాళీ సమయంలో తరచుగా ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చూసేవాడు. ఇటీవల, ఇన్‌స్టాగ్రామ్ బ్రౌజ్ చేస్తున్నప్పుడు నటి రేణు దేశాయ్ రీల్‌ను నిందితుడు చూశాడు. ఆ రీల్ చూసిన తర్వాత తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుండి దూషిస్తూ పోస్ట్ చేశాడు. సైబర్ క్రైమ్ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన కంటెంట్‌ను పోస్ట్ చేసే వ్యక్తులు సభ్యత పాటించాలని ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు. పౌరులు డిజిటల్ ప్లాట్ ఫారమ్‌లను బాధ్యతాయుతంగా ఉపయోగించాలని, ఏదైనా ఇబ్బందులు ఎదురైతే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు లేదా 1930 సైబర్ హెల్ప్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు.

## ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటోంది 'ఇండియా' కూటమి: ఎన్. రామచందర్ రావు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 17, మెయిన్ డెస్క్ :**
కాంగ్రెస్ నాయకత్వంలోని 'ఇండియా' కూటమిపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సనాతన ధర్మాన్ని, భారతీయ సంస్కృతిని అవమానిస్తూ.. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసమే ఆ కూటమి ముస్లింల పక్షాన నిలుస్తోందని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే ముస్లింలు అని వ్యాఖ్యానించారని ఆయన పేర్కొన్నారు. అలాగే ఇండీ కూటమిలో భాగమైన తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ కూడా డీఎంకే ముస్లింలకు అండగా ఉంటుందని చెప్పారని గుర్తుచేశారు. ఈ వ్యాఖ్యలతో ఇండియా కూటమి పార్టీలు మత రాజకీయాలు చేస్తూ ముస్లిం సమాజాన్ని ఓటు బ్యాంకుగా మార్చుకోవాలని చూస్తున్నాయని రామచందర్ విమర్శించారు. దేశంలో మెజారిటీగా ఉన్న సనాతన ధర్మాన్ని అవమానించడం సరైన విధానం కాదని అన్నారు. దేశంలోని ముస్లింలు తాము కేవలం ఓట్ల కోసం మాత్రమే ఉపయోగించబడుతున్నారనే విషయాన్ని గుర్తించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ముస్లిం సమాజ అభివృద్ధి నిజంగా ఎవరి పాలనలో జరుగుతోందో కూడా వారు అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ తీసుకొచ్చిన ""సబ్ కా సాత్ - సబ్ కా వికాస్"" సిద్ధాంతం ద్వారా అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఇక ఇదే సమయంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ చెన్నైలో డీఎంకే మైనారిటీల విభాగం నిర్వహించిన ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సమాజానికి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. డీఎంకే పార్టీ స్థాపకుడు సి.ఎన్. అన్నాదురై కాలం నుంచే ముస్లింలతో ఆ పార్టీకి బలమైన అనుబంధం ఉందని స్టాలిన్ తెలిపారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంబంధాన్ని ఎవరూ విడదీయలేరని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో రాజకీయ వర్గాల్లో మతం, ఓటు బ్యాంక్ రాజకీయాలపై చర్చలు మరింత వేడెక్కాయి.



## ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌కు రష్యాలో చికిత్స... ఖండించిన ఇరాన్

ఇజ్రాయెల్‌తో కలిసి జరిపిన దాడుల్లో ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అయతుల్లా మొజ్తబా ఖమేనీ గాయపడినట్లు అమెరికా చెబుతుండడం తెలిసిందే. ఈ క్రమంలో ఖమేనీకి చికిత్స అందించడం కోసం రష్యా రాజధాని మాస్కోకు తరలించినట్లు కథనాలు వెలువడ్డాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్... ఖమేనీని వ్యక్తిగతంగా ఆహ్వానించారని వార్తలు వచ్చాయి. అయితే ఈ కథనాలను ఇరాన్ కొట్టిపారేసింది. రష్యాలోని ఇరాన్ రాయబారి కాజెమ్ జలాలీ ఈ వార్తలను తోసిపుచ్చారని 'టాస్' న్యూస్ ఏజెన్సీ తెలిపింది. మొజ్తబా ఖమేనీని చికిత్స కోసం మాస్కోకు తరలించినట్లు కొన్ని కథనాలు వెలువడుతున్నాయని, ఇది కొత్త తరహా మానసిక యుద్ధమని కాజెమ్ జలాలీ పేర్కొన్నారు. ఇరాన్ నేతలకు పారిపోవాల్సిన అవసరం, దాక్కోవాల్సిన అవసరం లేదని తెలిపారు. వారు ఎప్పుడూ ప్రజల మధ్య ఉంటారని అన్నారు. ఇజ్రాయెల్, అమెరికా దాడులకు ముందు కూడా సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ వెనెజువెలా, రష్యాకు వెళ్లేందుకు ప్రయత్నించినట్లు అసత్య ప్రచారం చేశారని అన్నారు. ఇప్పుడు మొజ్తబా చికిత్స కోసం రష్యా వెళ్ళినట్లు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇదిలా ఉండగా, ఈ వ్యవహారంపై స్పందించేందుకు క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెష్కోవ్ నిరాకరించారు. ఇజ్రాయెల్, అమెరికా దాడిలో మోజ్తబా తీవ్రంగా గాయపడ్డారని, ఆయన గుర్తుపట్టలేని విధంగా మారిపోయారని అమెరికా రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ ఇటీవల తెలిపారు. మొజ్తబా బతికి ఉన్నారా లేదా అనే విషయం తనకు తెలియదని ట్రంప్ వ్యాఖ్యానించారు.

హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక



## 'ఉస్తాద్ భగత్ సింగ్'... జోరుగా నైజాం బుకింగ్స్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ ఎంటర్టయినర్ చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' విడుదలకు రంగం సిద్ధమైంది. ముందుగా ప్రకటించిన తేదీ కంటే వారం ముందే, ఉగాది పండుగ కానుకగా మార్చి 19న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో దేశవిదేశాల్లో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కాగా, అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది.నైజాం (తెలంగాణ) వ్యాప్తంగా ఈ చిత్ర అడ్వాన్స్ బుకింగ్స్ మొదలయ్యాయి. అయితే, టికెట్ ధరలు పెంచకుండా సాధారణ రేట్లకే సినిమాను విడుదల చేయాలని మేకర్స్ నిర్ణయించినట్టు తెలుస్తోంది. దీని ప్రకారం సింగిల్ స్క్రీన్లలో గరిష్ఠంగా రూ.175, మల్టీప్లెక్స్‌లలో రూ.300గా ధరలు ఉన్నాయి. మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లో మార్చి 19న తెల్లవారుజామున ప్రదర్శించే బెనిఫిట్ షోలకు రూ.500 టికెట్ ధరకు ప్రభుత్వం అనుమతినిచ్చింది.విదేశాల్లోనూ 'ఉస్తాద్' హవా కనిపిస్తోంది. ముఖ్యంగా నార్త్ అమెరికాలో అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా ఇప్పటికే రూ. 2.31 కోట్లకు పైగా వసూలయ్యాయి. దాదాపు రూ.127 కోట్ల ప్రీ-రిలీజ్ థియేట్రికల్ బిజినెస్ చేసిన ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం, మార్చి 18న నార్త్ అమెరికాలో ప్రీమియర్ షోలతో సందడి మొదలుపెట్టనుంది.






## బాలీవుడ్ అశ్లీలతపై కఠిన నియంత్రణ ఉండాల్సిందే

బాలీవుడ్ తన స్థాయిని దిగజార్చుకుంటూ, ప్రేక్షకులను ఆకర్షించడం కోసం అన్ని హద్దులను దాటేస్తోందని స్టార్ హీరోయిన్, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ ఘాటుగా విమర్శించారు. చౌకబారు ట్రిక్కులతో అశ్లీలతను ప్రోత్సహిస్తున్న సినీ పరిశ్రమ తీరును దేశమంతా ఛీకొడుతున్నా, వారికి ఏమాత్రం సిగ్గు ఉన్నట్లు అనిపించడం లేదని ఆమె మండిపడ్డారు. ఇలాంటి అభ్యంతరకర ప్రదర్శనలకు చెక్ పెట్టాలంటే ప్రభుత్వం బాలీవుడ్‌పై కచ్చితంగా కఠినమైన నియంత్రణ విధించాలని, అప్పుడే ఈ అశ్లీలతకు ఎండ్ కార్డ్ పడుతుందని కంగనా గట్టిగా నొక్కి చెప్పారు.అసలు ఈ వివాదం 'కేడీ.. ది డెవిల్' అనే కన్నడ చిత్రం కోసం రూపొందించిన హిందీ పాటతో మొదలైంది. ఈ పాటలోని సాహిత్యం పచ్చిగా, డబుల్ మీనింగ్ డైలాగులతో ఉందంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో విరుచుకుపడుతున్నారు. కేవలం సాధారణ ప్రజలే కాకుండా, ప్రముఖ గాయకుడు అర్మాన్ మాలిక్ కూడా కమర్షియల్ సాంగ్ రైటింగ్ ఇంతగా దిగజారిపోవడం బాధాకరమంటూ తన అసహనాన్ని వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తడంతో నోరా ఫతేహి నటించిన ఈ పాటను ఇప్పటికే యూట్యూబ్ నుంచి తొలగించారు. అంతేకాకుండా, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ కూడా ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుని చిత్ర బృందానికి నోటీసులు జారీ చేయడం గమనార్హ



## దివంగత శ్రీదేవి ఆస్తి వివాదం..

### కోర్టుకు బోనీ కపూర్, జాన్వీ కపూర్

దివంగత సినీ నటి శ్రీదేవికి చెందిన ఆస్తి వివాదం ఇప్పుడు మద్రాస్ హైకోర్టుకు చేరింది. చెంగల్పట్టులోని 4.7 ఎకరాల స్థలంపై హక్కుల కోసం కొందరు వ్యక్తులు వేసిన దావాను సవాలు చేస్తూ ఆమె భర్త బోనీ కపూర్, కుమార్తెలు జాన్వీ కపూర్, ఖుషి కపూర్ జాయింట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారాన్ని పరిశీలించిన జస్టిస్ టి.వి. తమిళ్‌సెల్వి నేతృత్వంలోని ధర్మాసనం, మార్చి 26 వరకు తదుపరి చర్యలపై స్టే విధిస్తూ విచారణను వాయిదా వేసింది.అసలు వివాదం ఏమిటంటే.. 1988లో ఈస్ట్ కోస్ట్ రోడ్ సమీపంలోని ఈ ఆస్తిని శ్రీదేవి అన్ని చట్టబద్ధమైన పత్రాలను సరిచూసుకుని మరీ కొనుగోలు చేశారు. అయితే, ఆ స్థలానికి తామే అసలైన వారసులమంటూ మొదలియార్ కుటుంబానికి చెందిన కొందరు వ్యక్తులు సివిల్ దావా వేశారు. ఈ వివాదం ప్రస్తుతం చెంగల్పట్టు అదనపు జిల్లా కోర్టులో కొనసాగుతోంది. కాలం గడిచిపోతున్నా ఈ కోర్టులో ఈ వివాదానికి తెర పడలేదు.ఈ క్రమంలో, తమ వద్ద అన్ని ఆధారాలు సక్రమంగా ఉన్నాయని, ఈ అక్రమ దావాను కొట్టివేయాలని కోరుతూ బోనీ కపూర్ కుటుంబం మద్రాస్ హైకోర్టులో సివిల్ రివిజన్ పిటిషన్ వేయడంతో ఈ కేసు కీలక మలుపు తిరిగింది. దీనిపై పూర్తి స్థాయి విచారణ ఈ నెల 26న జరగనుంది.

## ప్రాణం కంటే ఎక్కువగా ప్రేమించా...

### హార్ట్ బ్రేక్ మిగిలింది: రీతూ చౌదరి

బుల్లితెర నటి, బిగ్ బాస్ ఫేమ్ రీతూ చౌదరి సోషల్ మీడియాలో షేర్ చేసిన ఒక ఎమోషనల్ పోస్ట్ ఇప్పుడు వైరల్ గా మారింది. తన వ్యక్తిగత జీవితం, ప్రేమలో ఎదురైన చేదు అనుభవాలను ఉద్దేశిస్తూ ఆమె పెట్టిన ఈ సుదీర్ఘ పోస్ట్ కొత్త చర్చకు దారితీసింది.తన రిలేషన్ బ్రేక్ అవ్వడంపై సోషల్ మీడియా వేదికగా రీతూ ఆవేదన వ్యక్తం చేసింది. సమాజం అమ్మాయిలను చాలా సులభంగా జడ్జ్ చేస్తుందని, కానీ వారు అనుభవించే బాధను ఎవరూ అర్థం చేసుకోరని పేర్కొంది. తాను ఒక వ్యక్తిని ప్రాణం కంటే ఎక్కువగా ప్రేమించానని, కానీ చివరకు తనకు 'హార్ట్ బ్రేక్' మిగిలిందని ఎమోషనల్ అయింది. ఒకప్పుడు తన ఫ్రెండ్ అని పిలిచిన అమ్మాయితోనే రిలేషన్‌లోకి వెళ్ళిపోయాడని చెప్పింది.ప్రేమలో మోసపోవడం వల్ల తాను తీవ్రమైన డిప్రెషన్‌లోకి వెళ్ళానని, కానీ కెరీర్ కోసం ముఖంపై నవ్వును నటిస్తూ ముందుకు సాగుతున్నానని రీతూ వెల్లడించింది. తనను నెగిటివ్‌గా చూపిస్తూ కొందరు వ్యక్తులు చేస్తున్న ఆరోపణలు తనను మరింత కలిచివేస్తున్నాయని, నిశ్శబ్దాన్నే తన బలంగా మార్చుకున్నానని తెలిపింది.



Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.